క్లుప్తంగా

పారదర్శకత పాటించాలి



కామారెడ్డి టౌన్: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి పారదర్శకంగా జాబితా ప్రకటించాలని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుధవారం డీఈవో ఎస్.రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి సీహెచ్ చక్రపాణి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపు శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



రామారెడ్డి: తండాల అభివృద్ధికి ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంపగోవర్ధన్ కృషి అమోఘమని పలు తండాలకు చెందిన వారు బుధవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మండలంలోని గొడుగుమర్రి తండా, సున్నపురాళ్ల తండా, మొండి వీరన్నపల్లి తండాల బీటి రోడ్డు నిర్మాణానికి రూ. 3.17 కోట్లు విడుదల చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అన్నారం సర్పంచు అమృత, బుచ్చిరెడ్డి, పరమేష్ నాయక్, ఎంపీటీసీ చంద్రకళ, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం



కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్, 12, 35 వ వార్డు కౌన్సిలర్లు కాసర్ల గోదావరి స్వామి, పోలీస్ క్రిష్ణాజీరావు అల్పాహారం కోసం రూ. 1.25 లక్షలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో డీఈవో రాజు, ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టు లింగారావు, ఉపాధ్యాయ బృందం, ఇస్రోజీవాడి బాలకిషన్, ద్యావరి శ్రీనివాస్, గూడెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమం



సదాశివనగర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. బుధవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండలంలో ని జనగాం, లింగంపల్లి, భూంపల్లి, తుక్కోజి వాడి, తిమ్మోజి వాడీ గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, సంతోష్ పాటిల్, నరేష్ గౌడ్, రవీందర్ గౌడ్, భూంపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులను ఆదుకోవాలి



దోమకొండ: బీడీ కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదన్నారు. కార్మికులకు 26 రోజుల పనిదినాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారం మధు, నాయకులు బోడ శ్రీను, ప్రసాద్, సబ్బని బాలయ్య, అమీద్, రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



సదాశివనగర్: మండలంలోని ఉత్తునూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన పలువురు బుధవారం బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే జాజాల సురేందర్ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే



మాట్లాడుతున్న ఎంపీపీ శారద

- విద్యకు ప్రభుత్వం పెద్ద పీట
- ఎమ్మెల్యే హన్మంత్ సింధే

బిచ్కుంద: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే హన్మంత్ సింధే పేర్కొన్నారు. బుధవారం పుల్కల్ గ్రామంలో మన ఊరు–మనబడి పథకం కింద నిర్మించిన పాఠశాల తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, ఇందులో భాగంగానే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ తరగతుల సౌకర్యాలు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వసతితో పాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన ఊరు, మన బడి పథకం కింద దశల వారీగా అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పుల్కల్ పాఠశాల అభివృద్ధి పనులకు రూ.15.50 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేసి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. అనంతరం దడ్గి, హజ్గుల్ గ్రామా ల్లో పాఠశాలల నూతన భవనాలను ప్రారంభించారు.

దోమకొండ: పలుగుగడ్డ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీపీ కానుగంటి శారద ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యుడు తీగల తిర్మల్‌గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, నాయకులు కుంచాల శేఖర్, గంద్ర మధుసూధన్‌రావ్, బొమ్మెర శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు కోట సదానంద, కడారి రమేష్, కోఆప్షన్ సభ్యులు షమ్మీ, వార్డు సభ్యులు వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు పన్యాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



23వ వార్డులో ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ మానస

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని 23వ వార్డులో మన ఊరు, మన బడి కార్యక్రమం నిధులతో నిర్మించిన ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ నూతన భవనాన్ని బుధవారం కౌన్సిలర్ తేజపు మానస ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎల్లయ్య, ఏఈ సుబ్బారాయుడు, బీఆర్ఎస్ నాయకుడు తేజపు ప్రసాద్ తదితరులున్నారు.

పనులు నాణ్యతగా ఉండాలి

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని చించెల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ అంబయ్య, మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీస్ సిమెంట్ రోడ్డు పనులను పరిశీలన చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట నాయకులు కిష్టారెడ్డి, అంజయ్య, పటేల్ చంద్ర శేఖర్, నర్ర గంగారాం, శ్రీనివాస్ ఉన్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్: మండల కేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్‌లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దరాస్ సురేశ్ పరిశీలించారు. పనులు రెండు రోజుల్లో పూర్తవుతాయని తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ విఠల్, ఆర్టీసీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ అంజయ్య, నాయకులు

ప్రహరీ పనులు ప్రారంభం

బాన్సువాడ రూరల్: మండలంలోని చిన్న రాంపూర్‌లో బుధవారం ఖబరిస్తాన్ ప్రహరీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఎస్‌డీఎఫ్ నుంచి రూ.10 లక్షల నిధులను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేసినట్లు ఉప సర్పంచ్ షేక్ అజీమ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పరిగె మోహన్‌రెడ్డి, మీరాసాబ్, షేఖ్ అజీజ్, పర్వ్యగౌండ, నజీర్, మారుతి, అఫ్సర్, సాయిలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

మద్నూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్తామని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార పేర్కొన్నారు. మండలంలోని పెద్ద శక్కర్గాలో బుధవారం ఆమె గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా స్థానికులతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కోట్లాది రూపాయలు ఇస్తున్నా ఆ నిధులను తామే మంజూరు చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు గొప్పలు చెబుతున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో నాయకులు చాట్లవార్ హన్మండ్లు, వీరేశం, గడ్డి తుకారం, చంద్రకాంత్, తుకారం, వెంకట్‌కాలే, అరుణ్‌పటేల్, యోగేశ్‌పటేల్, శివ, సాయిలు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద శక్కర్గాలో కరపత్రం ఇస్తున్న అరుణతార

పేదలకు అండగా ప్రభుత్వం

నాగిరెడ్డిపేట: పేద కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పేర్కొన్నారు. పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులను బుధవారం ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సయీద్ అహ్మద్ మస్రూర్, జెడ్పీటీసీ మనోహార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే జాజాల సురేందర్

తెగులు నివారణకు చర్యలు



గాంధారి: పంటల సస్యరక్షణకు వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం ఆమె ఏవో నరేష్, ఏఈవో దీక్షిత్ రెడ్డితో కలిసి సర్వాపూర్, ముదెల్లి, గౌరారం, వెంకటాపూర్‌లో సాగు చేసిన పంటలను పరిశీలించారు. వరికి కాండం తొలిచే పురుగు, ఉల్లికోడు తెగులు ఆశించిందన్నారు. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఉపాధి పనులను గుర్తించాలి

ఎల్లారెడ్డిరూరల్: ఉపాధి హామీ పథకంద్వారా చేపడుతున్న పనులను గుర్తించాలని ఎంపీపీ మాధవి సూచించారు. మండలంలోని రుద్రారం గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, పంచాయతి కార్యదర్శి సిద్దు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ..

వీఆర్ఏల సంఘం..

రాజంపేట: మండల వీఆర్ఏల సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని రవికుమార్, ఉపాధ్యక్షులుగా పందుల నర్సింలు, కోశాధికారిగా బొయిని బాల్‌లింగం, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరి నాగరాజు, కో ఉపాధ్యక్షులుగా క్యారం రమేష్, కో సెక్రటరీగా ర్యాకం బాబు ఎన్నికయ్యారు. సభ్యులుగా కిష్టయ్య, భాస్కర్, చింతల రవి, శ్రీకాంత్, స్వామి, ధర్మపురి ఎన్నికయ్యారు.

వడ్డెర సంఘం..

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి వడ్డెర సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా వెంకట్, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌కుమార్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా సంతోషకుమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా సలహాదారులుగా మల్లేశం, శంకరయ్య, మధుసూధన్, మహిపాల్, రాజ్యం, డైరెక్టర్లుగా మోహన్, శశికుమార్,మహేష్, ఆనంద్,రాజు, మహేష్‌బాబు, మనీష్, భరత్ ఎన్నికైనట్లు తెలిపారు.

కాంగ్రెస్..

భిక్కనూరు: మండలంలోని కంచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబటి సాయగౌడ్, ఉపాధ్యాక్షుడిగా కర్రోల్ల మహేందర్, యువజన విభాగం అధ్యక్షుడిగా బాలేంల నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా గొల్ల మహేందర్ ఎన్నికయ్యారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా కర్రోల్ల నవీన్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా పాలు మహేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఆస రాకేషు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గొల్ల భారతమ్మ, ఇన్సూరెన్స్ అధ్యక్షుడిగా మాడుపు శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఆధ్యాత్మికం

రేపటి నుంచి మైసమ్మ జాతర



లింగంపేట: ఆదివాసి నాయక్ పోడ్ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు మంచిర్యాల జిల్లా బొక్కలగుట్ట గ్రామంలో నిర్వహించనున్నారు. జాతరకు సంబంధించిన పోస్టర్లను నాయక్‌పోడ్ కులస్తులు బుధవారం లింగంపేట మండలం మెంగారం గ్రామంలో ఆవిష్కరించారు. నాయక్ పోడ్ సాంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వం ప్రతిబింబించేలా జాతర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మొట్టు పెంటయ్య, వెంకట్, సాయిలు, బాలు, రాములు, పోచయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి ఎల్లమ్మ ఉత్సవాలు

భిక్కనూరు: మండల కేంద్రంలోని రేణుకాదేవి ఎల్లమ్మ ఆలయం 47వ వార్షిక మహోత్సవ ఉత్సవాలు 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంటి పరీక్షల్లో నిర్లక్ష్యం తగదు



బంజర గ్రామంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్



భూంపల్లిలో అసిస్టెంట్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్..

నాగిరెడ్డిపేట: కంటి పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా పటిష్టంగా అమలు చేయాలని డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్ సిబ్బందికి సూచించారు. మండలంలోని బంజరలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన బుధవారం తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆయనవెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శోభారాణి, వైద్యసిబ్బంది క్రాంతికిరణ్, కమలాకర్, పంచాయితీ కార్యదర్శి మమత తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని భూంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం అసిస్టెంట్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ రెడ్డి, సర్పంచ్ లలితా బాయి, వైద్యులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: కంటి చూపుతో బాధపడుతున్న వారందరూ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ ఉమాకాంత్ కోరారు. కంటి వెలుగు కార్యక్రమంలో పలువురిని పరీక్షించగా ఒకరికి మాత్రమే ఆపరేషన్ అవసరం అని గుర్తించినట్లు సూపర్‌వైజర్ నాగమణి తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లల బరువు పెరుగుదల గమనించాలి

నస్రుల్లాబాద్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువు, ఎత్తు పెరుగుదలను గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్లపైనే ఉందని సూపర్‌వైజర్ వాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తులను సేకరించి పర్యవేక్షణ కార్డులో నమోదు చేయాలని అన్నారు. అంగన్‌వాడి టీచర్ గౌరమ్మ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి

బాన్సువాడ రూరల్: అంగన్‌వాడి కేంద్రాల్లో ఎత్తుకు తగ్గ బరువు లేని చిన్నారులకు ప్రత్యేక పోషకాహారం అందించాలని ఇబ్రాహింపేట్ సర్పంచ్ మాలెపు నారాయణరెడ్డి సూచించారు. బుధవారం ఆయన స్థానికంగా ఉన్న అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు సరైన పోషకాహారం అందించాలన్నారు. అంగన్‌వాడి టీచర్ శివగంగ, కారోబారి చాంద్‌పాష తదితరులు పాల్గొన్నారు.



పిల్లల బరువు చూస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

క్రీడలతో మానసిక ఉల్లాసం



బోధన్‌టౌన్: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రంగరత్నం సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాడుతాయన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రభుత్వ జూనియర్, మధుమాలాంఛ, మైనార్టీ రెసిడెన్షియల్, మహాత్మ జ్యోతిబాపులే, కేజీబీవీ గర్ల్స్, రెంజల్ మోడల్, మైనార్టీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కామారెడ్డి అర్బన్: తెలంగాణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల హ్యాండ్ బాల్ ఎంపికల్లో కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఎం.సాయి కుమార్, ఎ.అనిల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఇన్‌చార్జి ఫిజికల్ డైరెక్టర్ జి.శ్రీనివాస్‌రావు తెలిపారు. గురువారం నుంచి చెన్నైలో నిర్వహించే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కిష్టయ్య, అధ్యాపకులు అభినందించారు.

క్రీడా సమాచారం



కబడ్డీ క్రీడాకారులకు కిట్ల అందజేత

బాన్సువాడ టౌన్: బాన్సువాడలో 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రో కబడ్డీ జట్ల క్రీడకారులకు నిర్వహకులు పోచారం శంభూరెడ్డి కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాల నుంచి 16 జట్లు పేర్లు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేశాయిపేట్ సర్పంచి శ్రావణ్, నాయకులు అంజిరెడ్డి, జంగం గంగాధర్, మోహన్ నాయక్, గురువినయ్, గోపాల్‌రెడ్డి, కబడ్డీ క్రీడాకారుడు పరిగె బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా భీష్మ ఏకాదశి



రామారెడ్డి: మండల కేంద్రమైన రామారెడ్డిలో బుధవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకదాశి పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు గంగమ్మ ఆలయం వరకు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గంగామాతకు జలాభిషేకం చేశారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

హనుమాన్ ఆలయంలో హోమం

బాన్సువాడ టౌన్: పట్టణంలోని పాత బాన్సువాడ హనుమాన్ ఆలయంలో బుధవారం అఘోర హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 ఏళ్లుగా పేరుకుపోయిన సంధూరాన్ని తొలగించారు. అనంతరం జలాభిషేకం, పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, ఉపమహేష్, రాజు, మహేష్, శ్రీకాంత్‌గౌడ్, ఉమేష్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ విగ్రహప్రతిష్ఠాపన

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలం బరంగేడ్గి (దాబ) గ్రామ శివాలయంలో బుధవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.



దేవునిపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డి రూరల్: దేవునిపల్లి శివాలయంలో బుధవారం అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతి యాదవ్, పాత రాజులు, తన్నీరు శేఖర్, చిన్నోళ్ల గోపాల్‌రావు, శివాజీరావు, మామిండ్ల అంజయ్య, సాపశివరాములు, సాయాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్ఫటిక మహాశివలింగ ప్రతిష్ఠాపనోత్సవాలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీసంకష్టహర మహాగణపతి ఆలయంలో శ్రీభవానీ సమేత గ్రహమండలేశ్వరస్వామి దివ్య స్ఫటిక మహాశివలింగం ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం 108 కలశాలతో ఊరేగింపు నిర్వహించారు.

సంక్షిప్తం

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

లింగంపేట: వ్యక్తిగత శుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 8 నుంచి పదో తరగతి చదువుతున్న బాల బాలికలకు ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించినట్లు ప్రధానోపాధ్యాయుడు వహీద్‌సిద్దిఖీ తెలిపారు. కౌమార దశలో జరిగే మార్పులు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ తదితర అంశాలపై వివరించినట్లు పేర్కొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కౌన్సిలర్ రాము పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో పైలేరియా వ్యాధిగ్రస్తులకు ఐదు రకాల సరుకులను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు సాయగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పైలేరియా నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సర్పంచ్ లక్ష్మిరాజలింగం, సింగిల్‌విండో అధ్యక్షుడు రాజాగౌడ్, ఏఎన్ఎం సుజాత పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నిక

బిచ్కుంద: బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాగ్‌నాథ్ పటేల్‌ను నియమించారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత చైర్మన్ మల్లికార్జున్ పదవి గత నెల 11న ముగిసింది. ఎమ్మెల్యే హన్మంత్ సింధే సూచన మేరకు ఆ పదవిలో నాగ్‌నాథ్ పటేల్‌ను ఎంపిక చేశారు.

ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం

ఎల్లారెడ్డిరూరల్: ఫిజియోథెరపి ద్వారా అంగవైకల్యం దూరమవుతుందని డాక్టర్ అరుణ్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత కార్యాలయంలో నిర్వహించిన ఫిజియోథెరపి క్యాంపులో డాక్టర్ చిన్నారుకు వ్యాయామం చేయించారు. సిబ్బంది వెంకటేశం, శివకుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

తాడ్వాయి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రంథాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సంజీవులు కోరారు. తాడ్వాయి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో పుస్తకాలు కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన దాతలు హోటల్ శ్రీనివాస్, దమ్మన్నగారి సంగారెడ్డి, శ్రీనివాసును సన్మానించారు. అనంతరం కస్తూర్బాపాఠశాల, ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించి గెలు పొందిన వారికి బహుమతులను అందజేశారు. వీడీసీ చైర్మన్ మేకల రాజు, ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బిచ్కుంద: హక్కుల సాధన కోసం శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు.

క్యాలెండర్..

భిక్కనూరు: రాష్ట్ర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను సీఐ తిరుపయ్య బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు కొమ్మరాజుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సూర రాజు, కో కన్వీనర్ ఆందన్, ప్రతినిధులు ఐలయ్య, రాములు, కల్యాణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.